# పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి

**పార్కుల సందర్శనకు ప్రత్యేక వేళలు పెట్టాలి ● అధికారులకు చీఫ్ హార్టికల్చర్ అధికారి సునందారెడ్డి ఆదేశం**

మలక్‌పేట, డిసెంబర్ 20: పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపట్టాలని చీఫ్ హార్టికల్చర్ అధికారి సునందారెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం చీఫ్ హార్టికల్చర్ అధికారి సునందా రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ అమ్మెన బేగం, మేనేజర్ యమున పాత మలక్‌పేట డివిజన్‌లోని వివిధ పార్కులను సందర్శించి పరిశీలించారు. పార్కుల మేయింటెనెన్స్ సరిగ్గా జరుగటం లేదని, పార్కులు మల, మూత్రాలతో మురికి కూపాలుగా మారుతున్నాయని పాత మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ ఫిర్యాదు మేరకు నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల జాతీయ ఉద్యానవనం, మున్సిపల్ కాలనీలోని తాటి వనం, జీహెచ్ఎంసీ పార్కులను డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీతో కలిసి ఆమె సందర్శించి, వసతులను పరిశీలించారు. ప్రతి పార్కులో నీటి వసతి కోసం బోరు వసతి కల్పించాలని, పార్కుల సందర్శనకు ప్రత్యేక వేళలు పెట్టి, సందర్శన అనంతరం వాటిని శుభ్రపరుచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు వాసు (శ్రీనివాస్) తదితరులు పాల్గొన్నారు.



పాత మలక్‌పేట డివిజన్‌లోని వికలాంగుల జాతీయ ఉద్యానవనాన్ని సందర్శించి సంబంధిత అధికారులకు సూచనలు చేస్తున్న చీఫ్ హార్టికల్చర్ అధికారి సునందారెడ్డి



## ఉప ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు

'ఆలిండియా షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమేశ్, వందనం తదితరులు బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. – బండ్లగూడ, డిసెంబర్ 20

## రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మణికొండ, డిసెంబర్ 20: గండిపేట్‌లోని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం(రెమినిసెన్స్–2023) ఈ నెల 22వ తేదీన శుక్రవారం జరగనుంది. ఈ కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలలో విశిష్ట స్థానాల్లో ఉద్యోగులుగా, పారిశ్రామికవేత్తలుగా, ప్రభుత్వ రంగ సంస్థల్లో సేవలందిస్తున్న కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొంటారని బుధవారం కళాశాల యాజాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

**● శంషాబాద్‌లోని ప్రైవేటు దవాఖాన ముందు కుటుంబ సభ్యుల ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు**

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 20: శంషాబాద్‌లోని ఒక ప్రైవేటు దవాఖానలో గర్భసంచి శస్త్ర చికిత్స చేయించుకున్న ఒక మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన ఆర్‌జీఐఏ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సుమన్, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మహేశ్వరం మండలంలోని డబిల్‌గూడ గ్రామానికి చెందిన ఓ మహిళ కొన్ని రోజులుగా గర్భసంచి సమస్యతో బాధపడుతోంది. దీంతో ఇటీవల శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానను ఆశ్రయించింది. వైద్యుల సూచన మేరకు ఈనెల 16న అదే దవాఖానలో చేరగా.. అదేరోజు వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. శస్త్రచికిత్స తరువాత ఆరోగ్యంగానే కనిపించిన ఆ మహిళకు ఫిట్స్ వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు చికిత్స అందించిన వైద్యులు బుధవారం రోగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఆ మహిళ మంగళవారం రాత్రే మృతి చెందినట్లు ఆరోపిస్తూ బుధవారం ఆమె కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట ఆందోళనకు దిగడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దవాఖానకు చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, మృతిరాలి కుటుంబ సభ్యులు, దవాఖాన వర్గాలు సంధి కుదుర్చుకోవడంతో ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఆర్‌జీఐఏ ఎస్ఐ సుమన్ వెల్లడించారు. కాగా, చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన విషయం తమ దృష్టికి రాలేదని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

## కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 20: శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసి పలువురికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన్నట్లు డాక్టర్ చుక్క ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గురుకులల్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

మణికొండ, డిసెంబర్ 20: గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నార్సింగి గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, ప్రాంతీయ సమన్వాయ అధికారి డాక్టర్ శారద తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీన అన్ని జిల్లాల్లో ఎంపిక చేయబడిన కేంద్రాల్లో ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 6వతేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.



పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శారద



డీసీపీకి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ యువనాయకులు

## రోడ్డు దాటడానికి విద్యార్థుల అవస్థలు

**● సమస్యను పరిష్కరించాలని డీసీపీకి వినతి**

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 20: జాతీయ రహదారి దాటడానికి విద్యార్థులు రోజు ఇబ్బందులు పడుతున్నారు. తొండుపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్డు దాటడం కోసం రక్షణ ఏర్పాటు చేయాలని బుధవారం శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ యూత్ ఉపాధ్యాక్షుడు బుక్క శ్రీధర్ ఆధ్వర్యంలో యువకులు శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన డీసీపీ.. త్వరలో తొండుపల్లిలో పర్యటించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని శ్రీధర్ తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శివ, నాని, మన్సూర్, సునీల్, నూరు శ్రీధర్ తదుతరులు ఉన్నారు.



శిక్షణా కార్యక్రమానికి హాజరైన విద్యార్థులతో శాస్త్రవేత్త, డిపార్ట్‌మెంట్ హెడ్.డా.లక్ష్మీనారాయణ

## ఎండిన పువ్వులతోనూ అనేక లాభాలు

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 20: ఎండిన పువ్వులతోనూ అనేక లాభాలున్నాయని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పూల పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, డిపార్ట్‌మెంట్ హెడ్.డా.లక్ష్మీనారాయణ విద్యార్థులకు సూచించారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని తన కార్యాలయంలో ఎండు పూవ్వులతో వివిధ వస్తువుల తయారీ విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల విదార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వ్యవసాయ వృత్తి విద్యా విద్యార్థులు పాల్గొని చామంతి, బంతి, గులాబీ, మందారం తదితర ఎండు పువ్వులతో ఫోటో ఫ్రేమ్‌లు, బహుమతులు, క్యాండిల్స్, సబ్బులు, కీ చైన్‌లు, చెవిరింగ్‌లు తదితర ఉత్పత్తులను తయారు చేసే విధానం, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పూల పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, శాస్త్రవేత్తలు డా.జెహ్రా సల్మా, డా.ఎస్.ప్రణీత్ కుమార్, గోపీకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

**● విద్యుత్ శాఖ డీఈ ఎం.శివశంకర్**

మణికొండ, డిసెంబర్ 20: విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ డీఈ ఎం.శివశంకర్ తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీలోని గొలిదోడ్డి వివేకానంద కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ రేఖయాదగిరి, విద్యుత్ ఏడీ అంబేద్కర్‌తో కలిసి ఆయన పలు కాలనీల్లో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈ శివశంకర్ మాట్లాడుతూ.. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యల పరిష్కారం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.

## 'ప్రేమావతిపేట టూ కోఠి' బస్సు ప్రారంభం

బండ్లగూడ, డిసెంబర్ 20: ప్రేమావతిపేట గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. స్థానిక ప్రజలు, నాయకుల విజ్ఞప్తి మేరకు డిపో మేనేజర్ శ్రీనాథ్ ఆదేశాలతో బుధవారం ప్రేమావతిపేట గ్రామం నుంచి కోఠికి 95ఆర్ బస్సు సౌకర్యాలు ప్రతిరోజు నడిచేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేశారు. బస్సులు ప్రారంభం కావడంతో స్థానిక నాయకులు కొబ్బరికాయలు కొట్టి హర్షం వ్యక్తం చేస్తూ.. ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ శ్రీనివాస్ యాదవ్, పాషా భాయ్, పురందాస్, ఎడ్లకాడి సూర్యం, మజ్జిగ నర్సింహ, రాజిరెడ్డి, టి.రవీందర్ ముదిరాజ్, ఎం.బాలరాజు ముదిరాజ్, శ్రీశైలం, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



ప్రేమావతిపేట గ్రామం నుంచి బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న స్థానిక నాయకులు

**PUBLIC NOTICE**

This is to inform the general public that **Abdul Hameed** is the Owner of **Portion of House No. 4-11-92/2/D, land admeasuring 150 sq.yds., situated at M.M.Pahadi, Attapur Village, GHMC Rajendra Nagar Circle, Ranga Reddy District** who acquired the same vide Registered Sale Deed No. 9115/2021, Dated 16-9-2021 and has approached **Unity Small Finance Bank Ltd.** for financial assistance by offering the above mentioned property as security.

Whosoever has got any claims or rights over the above mentioned property, please Contact: J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

## బస్తీ దవాఖానను పరిశీలించిన కార్పొరేటర్

సైదాబాద్, డిసెంబర్ 20: సైదాబాద్ డివిజన్‌లోని 'క్రాంతినగర్ బస్తీ దవాఖాన'ను బుధవారం స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానకు వస్తున్న రోగుల వివరాలను వారికి అందిస్తున్న వైద్య సేవలను, అదే విధంగా వివిధ రకాల టెస్ట్‌లు ఎలా కొనసాగుతున్నాయనే అంశాలను డాక్టర్ మేఘనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శంకేశ్వరబజార్ బస్తీలోని పర్యటించి ఓపెన్ నాలాను పరిశీలించి, స్థానిక సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ అదేశించారు.



క్రాంతినగర్ బస్తీ దవాఖానలో డాక్టర్‌తో వైద్య సేవలను తెలుసుకుంటున్న కార్పొరేటర్